నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 11-7-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 281 | పేజీలు: 4 | వెల: రూ.1/-

సినీ నటుడు కత్తి మహేశ్ మృతి

హైదరాబాద్ , జులై 10: సినీ నటుడు, క్రిటిక్ కత్తి మహేశ్ మృతి చెందాడు. గత కొద్ది రోజుల క్రితం కత్తి మహేశ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహేశ్ మృతి చెందారు. ఈ మేరకు మహేశ్ మృతిని చెన్నై అపోలో ఆస్పత్రి వైద్యులు ధృవీకరించారు.

ఆంధ్రప్రదేశ్ నెల్లూరులోని చెన్నై కలకత్తా రహదారిపై జూన్ 26న తెల్లవారజామున జరిగిన రోడ్డుప్రమాదంలో కత్తి మహేశ్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. మహేశ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం నెల్లూరులోని మెడికవర్ కార్పొరేట్ హాస్పిటల్‌కు తరలించారు. మహేశ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై ఆయనకు చికిత్స కొనసాగుతున్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై అపోలో ఆస్పత్రికి తరలించారు.

కత్తి మహేశ్ ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఏపీ సీఎం జగన్ భారీ ఆర్థిక సాయం అందజేశారు. కత్తి మహేశ్ చికిత్స కోసం రూ. 17 లక్షలు విడుదల చేసినట్లు సీఎం క్యాంప్ ఆఫీసు ప్రకటించింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఈ ఆర్థికసాయం అందజేశారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్ , జులై 10:బంగాళఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లోని ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం దగ్గర అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులతో కూడిన తేలిక వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ సహా తెలంగాణలో వానలు పడుతున్నాయి. వచ్చే రెండురోజుల పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ.. ఆదివారం మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనావేసింది.

అటు ఏపీలోనూ పలుచోట్ల వర్షాలు దంచి కొడుతున్నాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బంగాళాఖాతంలో ఆదివారం అల్పపీడనం ఏర్పడనుంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

జూలై13న ఒలింపిక్స్ క్రీడాకారులతో ప్రధాన మంత్రి భేటీ

ఢిల్లీ,జూలై:భారతదేశం తరపున ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొననున్న క్రీడాకారులతో జులై 13 న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాట్లాడనున్నారు. ఈ విషయాన్ని మోడీ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు."నేను 130కోట్లమంది భారతీయుల పక్షాన జులై 13న ఒలింపిక్ క్రీడలకు వెళ్లే క్రీడాకారులతో మాట్లాడతాను. అలాగే వారికి శుభాకాంక్షలను కూడా తెలియజేస్తాను.రండి మనం అందరం కలసి చఅప్పవవతి4ఎనిటతిజీ అని పలుకుదాం." అంటూ ప్రధాన మంత్రి ట్వీట్ చేశారు.

మహమ్మారి ముప్పు తగ్గలేదు : డబ్ల్యూహెచ్‌ఓ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్

న్యూఢిల్లీ, జులై 10: ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో డెల్టా వేరియంట్‌తో కరోనా కేసులు పెరుగుతున్నాయని, మహమ్మారి తగ్గలేదనేందుకు స్పష్టమైన ఆధారాలున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య శాస్త్రవేత్త పేర్కొన్నారు. పలు దేశాల్లో టీకాలు తీవ్రమైన కేసులు, ఆసుపత్రులకు వెళ్లడాన్ని తగ్గిస్తున్నా.. చాలా చోట్ల ఆక్సిజన్, ఆసుపత్రుల్లో పడకల కొరత ఎదురవుతోందని, భారీగా మరణాలు నమోదవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గత 24 గంటల్లో ఐదులక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, సుమారు 9,300 మరణించారని పేర్కొన్నారు. ఆఫ్రికాలో గత రెండు వారాలుగా కొత్త కేసుల్లో 30 నుంచి 40శాతం వృద్ధి కనిపిస్తోందన్నారు. వీటిని పరిశీలిస్తే 'కరోనా.. తగ్గే మహమ్మారి'లా కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. కేసుల పెరుగుదలకు డెల్టా వేరియంట్, ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సినేషన్ వేగంగా సాగకపోవడం, ప్రజలు మాస్క్‌లు, సామాజిక దూరం నిబంధనలు పాటించకపోవడం, నిబంధనల సడలింపే కారణాలుగా పేర్కొన్నారు.

చిల్డ్రన్స్, సైన్స్ పార్కును ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , జులై 10: నారాయణపేట జిల్లాలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్నారు. జిల్లా కేంద్రంలో పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన చిల్డ్రన్స్, సైన్స్ పార్కును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, గువ్వల బాలరాజు, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, సురభి వాణిదేవీ, కలెక్టర్ హరిచందనతో పాటు పలువురు పాల్గొన్నారు.అంతకుముందు.. నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో చిన్నపిల్లల ఐసీయూ వార్డును కేటీఆర్ ప్రారంభించారు. సమీకృత మార్కెట్‌కు, అమరవీరుల స్మారక పార్కుకు కేటీఆర్ ప్రారంభించారు. సమీకృత మార్కెట్‌కు, అమరవీరుల స్మారక పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ ట్రైనింగ్, టెక్స్‌టైల్ పార్కుకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు

కోవాగ్జిన్ డేటాను సమీక్షిస్తున్నాం.. 6 వారాల్లోగా అనుమతి: సౌమ్యా స్వామినాథన్

న్యూఢిల్లీ, జులై 10: భారత్ బయోటెక్‌కు చెందిన కోవాగ్జిన్ టీకాకు త్వరలో ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతి దక్కనున్నది. అత్యవసర వినియోగ జాబితాలో కోవాగ్జిన్‌ను చేర్చేందుకు డబ్ల్యూహెచ్‌వో సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇంకా 4 నుంచి ఆరు వారాల్లోగా లేదా ఆగస్టు తొలి వారంలో కోవాగ్జిన్ టీకాపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తన నిర్ణయాన్ని వెల్లడించనున్నది. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న భారత్ బయోటెక్ సంస్థ ఇప్పుడిప్పుడే కోవాగ్జిన్‌కు సంబంధించిన డేటాను తన పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తోందని, ఆ డేటాను సమీక్షిస్తున్నామని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ సైంటిస్ట్ సౌమ్యా స్వామినాథన్ తెలిపారు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ వెబినార్‌లో ఆమె దీని గురించి మాట్లాడారు.

డబ్ల్యూహెచ్‌వో మార్గదర్శకాల ప్రకారం .. ఎమర్జెన్సీ అనుమతి జాబితా కోసం వ్యాక్సిన్ స్టడీ చేస్తున్నట్లు సౌమ్య తెలిపారు. కొత్త ఉత్పత్తులు లేదా లైసెన్సు లేనటువంటి ఉత్పత్తుల వినియోగం కోసం అత్యవసర అనుమతి విధానాలను పాటిస్తుంటారు. అయితే వ్యాక్సిన్ల విషయంలో మూడవ దశ ట్రయల్స్ పూర్తి కావాలని, దానికి సంబంధించిన డేటా వచ్చిన తర్వాత నిపుణుల సలహా మండలి నిర్ణయం తీసుకుంటుందని స్వామినాథన్ తెలిపారు. డేటా సంపూర్ణంగా ఉండాలని, వ్యాక్సిన్ రక్షణ, సామర్థ్యం, ఉత్పత్తి నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తారన్నారు. భారత్ బయోటెక్ సంస్థ తన డేటాను ప్రజెంట్ చేసిందని, మరో నాలుగు నుంచి ఆరు వారాల్లోగా ఎమర్జెన్సీ వాడకం జాబితాలో కోవాగ్జిన్ చేరుతుందని సౌమ్య వెల్లడించారు.

ఫైజర్, ఆస్ట్రాజెనికా, జాన్సన్, మోడెర్నా, సైనోఫార్మ్, కోవిషీల్డ్ టీకాలకు ఇప్పటికే డబ్ల్యూహెచ్‌వో అత్యవసర అనుమతి ఇచ్చింది. 105 రకాల టీకాలకు క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయని, దాంట్లో 27 టీకాలు మూడవ, నాలుగవ దశలో ఉన్నట్లు ఆమె చెప్పారు. ప్రీ క్లినికల్ పరీక్షల్లో మరో 184 వ్యాక్సిన్లు ఉన్నట్లు సౌమ్య తెలిపారు.

ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యుడు పీకే వారియర్ కన్నుమూత

కొట్టక్కల్, జులై 10:: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆయుర్వేద వైద్యుడు, ఆర్యవైద్యశాల మేనేజింగ్ ట్రస్టీ, మాజీ చీఫ్ ఫిజీషియన్ పీకే వారియర్ ఇవాళ తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 100 ఏళ్లు. జూన్ 8వ తేదీనే ఆయన నూరవ పుట్టిన రోజు జరుపుకున్నారు. గత ఆరు దశాబ్దాల నుంచి ఆర్యవైద్యశాల పురోగతి కోసం శ్రమించారు. కొట్టక్కల్ ఆయుర్వేద కళాశాలకు ఆయన మారుపేరుగా నిలిచారు. విభిన్న తరహా వ్యాధులకు ఆయన ఆయుర్వేదం చికిత్స అందించారు. ఆయుర్వేద చికిత్స గురించి అనేక వ్యాసాలు రాశారు. పాదముద్రకల్ పేరుతో ఆయన ప్రసంగాలు, వ్యాసాలను ప్రచురించారు. కచ్చితమైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఆయన ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఆ ల్యాబ్ ఇప్పుడు సెంటర్ ఫర్ మెడిసినల్ ప్లాంట్స్ రీసర్చ్ సెంటర్‌గా మారింది. 2008లో స్మృతి పర్వం రచన చేసిన ఆయనకు కేరళ సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. ఎథినోఫార్మాలజీ, ఆయుర్వేదంపై ఆయన అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు.

ఏపీతోనే కాదు.. దేవుడితోనైనా కొట్లాడి కృష్ణా నీళ్లు అందిస్తాం : మంత్రి కేటీఆర్

నారాయణ పేట, జులై 10:: ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు.. ఏపీతోనే కాదు.. దేవుడితోనైనా కొట్లాడి కృష్ణా నీళ్లు అందిస్తామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఉండగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం జరగనివ్వమని తేల్చిచెప్పారు. కృష్ణా జలాలపై రాజీపడే ప్రసక్తే లేదు.. చట్టప్రకారం రావాల్సిన నీటివాటాను సాధించుకుంటాం అని పునరుద్ఘాటించారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేస్తాము అని కేటీఆర్ పేర్కొన్నారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో పర్యటించిన మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో చిన్నపిల్లల ఐసీయూ వార్డును కేటీఆర్ ప్రారంభించారు. సమీకృత మార్కెట్‌కు, అమరవీరుల స్మారక పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ ట్రైనింగ్, టెక్స్‌టైల్ పార్కుకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలో పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన చిల్డ్రన్స్, సైన్స్ పార్కును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఒక్కటైన పొరుగు రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయా? అని ప్రశ్నించారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, పథకాలు పక్కనే ఉన్న కర్ణాటకలో అమలు అవుతున్నాయా? ఒక్కసారి నారాయణ పేట ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. భారతదేశంలో అత్యధికంగా వరి పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఊహించని విధంగా వరి పంట పండింది.. రైతుల దగ్గర పంట కొన్నాము అని తెలిపారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పుతామన్నారు. గతంలో పాలమూరులో 14 రోజులకు ఒకసారి మంచినీళ్లు వచ్చేవి.. ఇప్పుడు రోజు తప్పించి రోజు మంచినీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో కలెక్టరేట్, ఎస్పీ భవనాల నిర్మాణం కూడా చేపడుతామన్నారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి ముందు తరాలకు మంచి భవిష్యత్‌ను అందివ్వాలి అని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, జులై 10:: దక్షిణ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారం మేరకు స్థానిక పోలీసులు, ఆర్మీ రాష్ట్రీయ రైఫిల్స్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న ఓ ప్రాంతానికి భద్రతా బలగాలు చేరుకోగానే.. అక్కడ దాక్కొని ఉన్న ఉగ్రవాదులు వారిపై కాల్పులకు దిగారు. భద్రతా బలగాలు సైతం కాల్పులు జరుపడంతో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని అధికారి తెలిపారు.

తమిళనాడులో జులై 19 వరకూ లాక్‌డౌన్ పొడిగింపు

చెన్నై : కరోనా కట్టడికి విధించిన లాక్‌డౌన్‌ను ఈనెల 19 వరకూ పొడిగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. లాక్‌డౌన్ నియంత్రణలకు కొంతమేర సడలింపులు ప్రకటించింది. షాపులు రాత్రి 9 గంటల వరకూ తెరిచిఉంచేందుకు అనుమతించింది. రెస్టారెంట్లను యాభై శాతం సీటింగ్ సామర్థ్యంతో ఓపెన్ చేసే వెసులుబాటు కల్పించింది. పుదుచ్చేరికి బస్ సర్వీసులను పునరుద్ధరించింది.

ఇక తమిళనాడులో తాజాగా 3039 కరోనా కేసులు వెలుగుచూడగా, గడిచిన 24 గంటల్లో మహమ్మారి బారినపడి 69 మంది మరణించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కొవిడ్-19 కేసుల సంఖ్య 25.13 లక్షలకు చేరగా మరణాల సంఖ్య 33,322కి పెరిగింది. ఇక తమిళనాడులో ప్రస్తుత్తం 33,224 కరోనా యాక్టివ్ కేసులున్నాయని అధికారులు తెలిపారు.

కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

నారాయణ పేట, జులై 10:: కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా.. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను వదులుకునే ప్రసక్తే లేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.

పాలమూరు ? రంగారెడ్డి ఎత్తిపోతలను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. బంగారం, చేనేతకు ప్రసిద్ధి గాంచిన నారాయణపేటకు గత పాలకులు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేకపోయారు. కానీ ఇప్పుడు తాగునీటి ఇబ్బందులు లేవన్నారు. 70 ఏండ్ల కాలంలో అభివృద్ధి చెందని నారాయణపేట.. ఇప్పుడు పడివడిగా అభివృద్ధి చెందుతోందన్నారు. తమ దృష్టంతా అభివృద్ధి పైనే అని స్పష్టం చేశారు. ఎవరైనా అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోబోమని తేల్చిచెప్పారు. తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జరగడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

ఆంధ్రా తొత్తులకు తెలంగాణలో స్థానం లేదు : మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి, జులై 10:: ఆంధ్రా తొత్తులకు, అవకాశవాదులకు తెలంగాణలో స్థానం లేదు అని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ గురించి మాట్లాడితే రాజశేఖర్ రెడ్డి గొంతు నొక్కి అసెంబ్లీ నుంచి పంపించాడు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణను అవమానించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. ఆయన వారసులమని కొందరు వస్తున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు.

సంగారెడ్డి జిల్లా పరిధిలోని సదాశివపేటలో మంత్రి హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ మంత్రి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మీద విశ్వాసంతోనే ఇతర పార్టీల నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లలో చేయలేని పనులను టీఆర్ఎస్ ప్రభుత్వం ఏడేండ్లలో చేసి చూపించిందన్నారు.

దేశంలో ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్యాంకర్ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరు చేశారు.

గత పాలకులు సంగారెడ్డికి చేసిందేమీ లేదన్నారు. సదాశివపేటకు కూడా త్వరలోనే గోదావరి నీళ్లు తీసుకోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నిమ్జ్ ప్రారంభమైతే ఈ ప్రాంత యువతకు వేలాది సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

సదాశివపేట ఎంపీపీ యాదమ్మ, సర్పంచులు లక్ష్మారెడ్డి(వెళ్తూర్), శ్రీనివాస్(పెద్దపూర్), లక్ష్మీ శేఖర్(నాగ్ సాన్ పల్లి), రాజు(నదికంది), విజయలక్ష్మి(అంకెనపల్లి), శోభారాణి(కొనాపూర్), భిక్షపతి (మాజీ సర్పంచ్), నర్సింహా గౌడ్(మాజీ సర్పంచ్ వెళ్తూర్), కాలీమ్ మోహియుద్దీన్(కాంగ్రెస్ మైనార్టీ పార్టీ కార్యదర్శి), పులిరాజు గౌడ్(కౌన్సిలర్ సదాశివపేట 8వ వార్డ్)తో పాటు పలువురు ఉన్నారు.

గ్యాస్, పెట్రో ధరల పెంపుపై తృణమూల్ నిరసనలు

కోల్‌కతా, జులై 10:: దేశంలో గ్యాస్, పెట్రోల్ ధరలు నిరంతరాయంగా పెరుగుతుండటంపై పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు వినూత్న పద్ధతుల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మందిర్‌తలా బజార్ ఏరియాలో తృణమూల్ కార్యకర్తలు గ్యాస్, పెట్రో ధరల పెంపును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. నిరసన ప్రదర్శనలో భాగంగా వంట గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ రోడ్డుపై మట్టి పొయ్యిపెట్టి వంటలు చేశారు. పెట్రో ధరల పెంపునకు నిరసనగా బైకులకు నిప్పుపెట్టారు.

చరిత్రలో నేటినిజం

కం॥ అతిమధురములగు పాటల
స్రుతి చేయుచు ప్రేక్షకులను రుచిరాత్మకమౌ
గతులను తెలియుం జేయుగ
నతశత మందించు చుంటి 'నన్నాను కిలన్॥

-రాధశ్రీ

(జులై 11 సంగీత దర్శకుడు 'నన్నాకి' జయంతి

సెల్: 9494481210

కల్యాణ్ సింహ్ గారు త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్న ప్రజానీకం

న్యూఢిల్లీ, జులై 10:కల్యాణ్ సింహ్ గారి మనవడి తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు. జబ్బుపడ్డ కల్యాణ్ సింహ్ గారికి త్వరగా నయం అవ్వాలి అని ఆ ఈశ్వరుడి ని ప్రధాన మంత్రి ప్రార్థించారు. కల్యాణ్ సింహ్ గారి తో తాను జరిపిన సమావేశాల గురించి కూడా ప్రధాన మంత్రి ఈ సందర్భం లో గుర్తు కు తెచ్చుకొన్నారు. కల్యాణ్ సింహ్ గారి తో మాట్లాడిన ప్రతి సారీ తాను పలు విషయాలు నేర్చుకోగలిగానని ప్రధాన మంత్రి చెప్పారు.

" భారతదేశం అంతటా లెక్కపెట్టలేనంత మంది కల్యాణ్ సింహ్ గారు త్వరగా కోలుకోవాలి అని ప్రార్థన లు చేస్తున్నారు. నిన్నటి రోజు న, ఏఏఖఔజీటటజీ ఏతి, ముఖ్యమంత్రి ఏఎనీణతిజీటతిబీఎజీనిజీబీఫ్ర ఏతి మరియు ఇతరులు ఆయన ను కలుసుకోవడం కోసమని ఆసుపత్రి కి వెళ్లారు. నేను కాసేపటి క్రితమే ఆయన మనవడి తో మాట్లాడాను, ఆయన ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకొన్నాను.

కల్యాణ్ సింహ్ గారు ఏఏఖఔజీటటజీ ఏతి తో మాట్లాడినప్పుడు నా గురించి గుర్తు కు తెచ్చుకొన్నారని తెలిసి నేను చలించిపోయాను. కల్యాణ్ సింహ్ గారి తో నేను జరిపిన సంభాషణ ల తాలూకు జ్ఞాపకాలు నాకు కూడాను అనేకం ఉన్నాయి. అటువంటి స్మృతుల లో అనేకం తిరిగి ప్రాణం పోసుకొన్నాయి. ఆయనతో మాట్లాడటం అంటే అది ఎల్లప్పటికీ ఒక జ్ఞానార్జన తాలూకు అనుభవం వంటిదే.

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వ ఘనత

రాజన్న సిరిసిల్ల, జులై 9: (నేటినిజం ప్రతినిధి): ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని అన్ని రంగాల ను ముందుంచేలా చేయూత నివ్వడంతో పాటు అహర్నిశలు కృషి చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఘనత అని వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థ పుమాధవి రాజు అన్నారు.

శుక్రవారం వేములవాడ ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ లో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 8 మంది లబ్దిదారులకు రూ.4లక్షల చెక్కులను మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థ పు మాధవి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ కౌన్సిలర్ ఇ పూల అజయ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మొహమ్మద్ మహమ్మద్ టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థం పు మాధవి రాజు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని ,మన ముఖ్యమంత్రి పేదల పెన్నిధి అని అన్నారు .ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కిషన్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు

కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా..

పెద్దపల్లి, జులై 10:: కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడటంతో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి వద్ద చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఒక్కసారిగా బరె అడ్డురావడంతో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. తీవ్రంగా గాయపడ్డ మహిళలను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు.

టోక్యో-2020 కోసం భారతదేశ దళానికి అందిస్తునన సౌకర్యాల తాలూకు సన్నాహకాల పై సమీక్ష ను నిర్వహించిన ప్రధాన మంత్రి



న్యూఢిల్లీ, జులై 10:టోక్యో-2020 కోసం భారతదేశ దళానికి అందజేసే సౌకర్యాల తాలూకు సన్నాహాల పై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమీక్ష ను నిర్వహించారు. ఒలింపిక్ క్రీడోత్సవాల కు వెళ్లబోయే క్రీడాకారుల తో జులై 13 న ప్రధాన మంత్రి మాట్లాడనున్నారు; వారికి ఆయన శుభాకాంక్షల ను తెలియజేస్తారు.

ప్రధాన మంత్రి తన ట్వీట్ లలో ఇలా అన్నారు..

" ఏనీనిఎనీ2020 లో పాలుపంచుకొనే భారతదేశ క్రీడాకారుల దళానికి అందజేసే సదుపాయాల తాలూకు సన్నాహాల ను సమీక్షించాను. లాజిస్టికల్ డిటెయిల్స్, వారికి టీకామందు ను ఇప్పించడం ఎంతవరకు వచ్చింది, వారికి అనేక కోణాల లో అందిస్తున్నటువంటి సహాయాన్ని గురించి చర్చించాను.

నేను 130 కోట్ల మంది భారతీయుల పక్షాన జులై 13 న ఒలింపిక్ క్రీడల కు వెళ్లే క్రీడాకారుల తో మాట్లాడబోతున్నాను. అలాగే వారికి శుభాకాంక్షల ను కూడా తెలియజేస్తాను. రండి మనం అందరం కలసి చఅష్ట్రవవతీ4ఎనిటతిజీ అని పలుకుదాం.

దేశవ్యాప్తంగా ఆక్సీజన్ సరఫరాను పెంచడం అనే అంశం పై సమీక్షను నిర్వహించడానికి జరిగిన ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, జులై 10:దేశవ్యాప్తం గా పిఎస్ఎ ఆక్సీజన్ ప్లాంటు ల ను నెలకొల్పడం లో ప్రగతి ని గురించిన సమాచారాన్ని అధికారులు ప్రధాన మంత్రి కి తెలియజ ేశారు. దేశం లో 1500 కు పైగా పిఎస్ఎ ఆక్సీజన్ ప్లాంటు లు ఏర్పాటు అవుతుండగా, వాటి లో పిఎమ్ కేర్స్ తోడ్పాటు తో స్థాపిస్తున్న ప్లాంటుల తో పాటు వివిధ మంత్రిత్వ శాఖలు, పిఎన్ యుల తోడ్పాటు తో స్థాపిస్తున్న ప్లాంటు లు కలసి ఉన్నాయి.

పిఎమ్ కేర్స్ తోడ్పాటు తో స్థాపిస్తున్న పిఎస్ఎ ఆక్సీజన్ ప్లాంటు లు దేశం లోని అన్ని రాష్ట్రాల లోను, జిల్లాల లోను ఏర్పాటు అవుతున్నాయి. పిఎమ్ కేర్స్ తోడ్పాటు తో స్థాపిస్తున్న అన్ని పిఎస్ఎ ఆక్సీజన్ ప్లాంటు లు ఒకసారి ప్రారంభం అయ్యాయి అంటే గనక అప్పుడు అవి 4 లక్షల కు పైచిలుకు ఆక్సీజన్ సహిత పడకల కు ఊతాన్ని అందించగలవు.

ఈ ప్లాంటు లు వీలయినంత త్వరలో పనిచేసేటట్టు చూడాలని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వాల తో కలసి పనిచేయవలసిందని అధికారుల ను ప్రధాన మంత్రి ఆదేశించారు. ఆక్సీజన్ ప్లాంటుల ను సాధ్యమైనంత తొందరలో పని చేయించేటట్టు చూసేందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారుల తో క్రమం తప్పక సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు ప్రధాన మంత్రి కి తెలియజేశారు.

ఆక్సీజన్ ప్లాంటుల ను నడపడం, ఆ ప్లాంటుల ను నిర్వహించడం లో ఆసుపత్రి సిబ్బంది కి తగినంత శిక్షణ లభించేలా చూడండంటూ అధికారుల కు ప్రధాన మంత్రి సూచించారు. ప్రతి జిల్లా లో శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండేటట్టు చూడవలసిందని కూడా అధికారుల ను ఆయన ఆదేశించారు. నిపుణుల ద్వారా ఒక శిక్షణ మాడ్యూల్ ను రూపొందించడం జరిగిందని, తాము దేశం లో సుమారు 8000 మంది కి శిక్షణ ను ఇవ్వాలి అని లక్ష్యం గా పెట్టుకొన్నట్లు అధికారులు ప్రధాన మంత్రి కి తెలిపారు.

స్థానికంగాను, జాతీయ స్థాయి లోను ఈ ఆక్సీజన్ ప్లాంటుల పని తీరు ను గమనిస్తూ ఉండటానికి ఐఒటి వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎనం నియోగించాలి అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. ఆక్సీజన్ ప్లాంటు ల పనితీరు ను పర్యవేక్షించేందుకు ఐఒటి ని ఉఎఒక పైలట్ కు సంబంధించిన సమాచారాన్ని అధికారులు ఆయన కు వివరించారు.

హైదరాబాద్‌లో ఆదాయం పన్ను శాఖ సోదాలు

న్యూఢిల్లీ, జులై 10:హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక వ్యాపార సంస్థపై 06.07.2021న ఆదాయపన్ను శాఖ అధికారులు దాడి చేసి సోదాలు నిర్వహించారు. ఈ సంస్థ రియల్ ఎస్టేట్, నిర్మాణ, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వ్యర్థాలను శుద్ధి చేసే కార్యకలాపాలను నిర్వహిస్తోంది. సంస్థ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు హైదరాబాద్ లో సాగుతుండగా, వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలు దేశవ్యాపితంగా జరుగుతున్నాయి.

సోదాల్లో సంస్థ ఆర్థిక అక్రమాలకు, అవకతవకలకు పాల్పడుతున్నట్టు తెలియజేసే పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంస్థ 2018-18 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మెజారిటీ వాటాలను సింగపూర్ కి చెందిన ఒక ప్రవాస సంస్థకు విక్రయించి భారీగా మూలధన లాభాలను ఆర్జించినట్టు సోదాల్లో గుర్తించారు. ఆ తరువాత ఈ లాభాలను నష్టాలుగా చూపించడానికి సంస్థ కొనుగోలు/అమ్మకం/ మనుగడలో లేని సంస్థలతో లావాదేవీలను నిర్వహించినట్టు ఆకర్షణీయ పథకాలను రూపొందించడం, వీటిపై బోనస్ చెల్లించడంలాంటి అక్రమాలకూ పాల్పడినట్టు అధికారులు గుర్తించారు. మూలధన లాభాలను నష్టాలుగా చూపించడానికి అక్రమాలకూ పాల్పడినట్టు చూపించే పత్రాలు/సాక్ష్యాలను అధికారులు గుర్తించారు. సోదాల్లో సంస్థ 1,200 కోట్ల రూపాయల కృత్రిమ నష్టాన్ని రికార్డుల్లో చూపించింది. ఈ మొత్తానికి పన్ను విధించవలసి ఉంటుంది.

ఇంతేకాకుండా, సంస్థ 288 కోట్ల రూపాయలను వసూలు కాని బకాయిలుగా రికార్డుల్లో చూపించి మినహాయింపు కోరింది. అయితే, ఈ మొత్తాన్ని సంస్థ తన లాభాలనుంచి మినహాయించి చూపించడం జరిగింది. ఈ చట్టవ్యతిరేక మినహాయింపుకు సంబంధించిన పత్రాలను కూడా అధికారులు సోదాల్లో స్వాధీనం చేసుకున్నారు.సంస్థకి చెందిన వర్గాలతో నిర్వహించిన లెక్కల్లో చూపని సగదు లావాదేవీలను కూడా అధికారులు గుర్తించారు. దీనికి అనుసరించిన విధానం, మొత్తం కూడా ఒకేవిధంగా ఉన్నాయి.

ఆదాయం పన్ను అధికారులు నిర్వహించిన సోదాలు, తనిఖీలు, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా తాము 300 కోట్ల రూపాయలకు పైగా రికార్డుల్లో చూపని ఆదాయాన్ని ఆర్జించామని అంగీకరించిన సంస్థ అనుబంధ సంస్థలు దీనిపై పన్ను చెల్లించడానికి అంగీకరించారు.

పోలీస్ బృందంచే అవగాహన

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కళాబృందాం శనివారం రోజున జిల్లా లోని వీర్నపల్లి మండలంలో ఎస్.ఐ రవీందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.. ఇందులో భాగంగా కరోనా నివారణపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం లాక్ డౌన్ తొలగించిన నేపథ్యంలో, కరోనా అంటువ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతిఒక్కరూ విధిగా పాటించాలని పోలీస్ కళా బృందం అవగాహన కల్పిస్తూ మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడంతో పాటుగా చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కళా బృందం సభ్యులు ప్రజలకు తెలియజేశారు.మరియు సైబర్ నెరలపై మూఢ నమ్మకాలపై రోడ్ ప్రమాధాలపై వివిధ ప్రాంతాలలో ఆట పాటల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ సతీష్ చరణ్ ,టీమ్ సభ్యులు పాల్గొన్నారు

సింగిల్ విండో సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలి

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): సింగిల్విండో చైర్మన్ లు రైతులతో కలిసి సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని బహుజన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి అన్నారు, శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సింగిల్విండో పాలక వర్గం వారు రైతులతో కలిసి సర్వసభ్య సమావేశాలు నిర్వహించడం లేదని ఆరోపించారు, తద్వారా రైతులకు రావలసిన లాభాలు, సదుపాయాలు తెలియడం లేదన్నారు, ఈ వ్యవసాయ సీజన్ లో రైతులకు కావాల్సిన ఎరువులను సకాలంలో అందజేయనున్నారు, సర్వసభ్య సమావేశాలు నిర్వహించని సింగిల్ విండో పాలకవర్గల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు,

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధికింద ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకంలో మార్పులకు కేబినెట్ ఆమోదం.

న్యూఢిల్లీ, జులై 9:వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధికింద ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకంలో మార్పులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో చేసిన మార్పుల వివరాలు ఈ విధంగా వున్నాయి.

ఈ పథకం కింద గల అర్హతను రాష్ట్ర ఏజెన్సీలకు / ఏపీ ఎంసీలకు, జాతీయ, రాష్ట్ర సహకార సమాఖ్యలకు, రైతు ఉత్పత్తి సంస్థల సమాఖ్యలకు, స్వయం సహాయక బృందాల సమాఖ్యలకు విస్తరించడం జరిగింది.

రూ. 2 కోట్ల రుణానికి సంబంధించి ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఇచ్చే వడ్డీ సహాయాన్ని ఒక ప్రాంతంలో పని చేసే సంస్థకే ఇవ్వడం జరుగుతోంది. నూతన మార్పుల ప్రకారం ఈ వడ్డీ సహాయాన్ని వివిధ ప్రాంతాల్లో పని చేసే అలాంటి అన్ని ప్రాజెక్టులకు కూడా ఇవ్వడం జరుగుతుంది. అయితే ప్రైవేటు రంగ సంస్థ విషయంలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టులు 25 మించి వుండకూడదు. 25 ప్రాజెక్టులవరకు ఇవ్వాలనే నిబంధన అనేది రాష్ట్ర సంస్థలకు, జాతీయ సంస్థలకు, రాష్ట్ర సహకార సమాఖ్యలకు, ఎఫ్ పి వో సమాఖ్యలకు, ఎస్ హెచ్ జి సమాఖ్యలకు వర్తించదు.

ఈ పథకానికి సంబంధించి ఒక ప్రాంతమనేదానికి అర్థం... భౌతిక సరిహద్దుల ప్రకారం ఒక గ్రామంగానీ, ఒక పట్టణంగానీ అని అర్థం. వాటికి నిర్దిష్టమైన ఎల్ జిడి కోడ్ (స్థానిక ప్రభుత్వ డైరెక్టరీ కోడ్) వుంటుంది.

ఏపీ ఎంసీల విషయంలో రూ. 2 కోట్ల రుణాలవరకూ వుండే రుణాలకు సంబంధించిన వడ్డీ సహాయాన్ని వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఇవ్వడం జరుగుతుంది. ఒకటే మార్కెట్ యార్డులోని కోల్డ్ స్టోరేజ్, సార్టింగ్, గ్రేడింగ్, అస్సేయింగ్ యూనిట్లు, సిలోస్, మొదలైనవి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కిందకు వస్తాయి.

లబ్దిదారులను తొలగించడం, చేర్చడానికి సంబంధించి పథక ప్రాథమిక స్ఫూర్తికి దెబ్బ తగలకుండా గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తగిన మార్పులు చేయవచ్చు.

ఆర్థిక సదుపాయం అందించే సమాయాన్ని 4 నుంచి 6 సంవత్సరాలకు అంటే 2025-26వరకు పెంచడం జరిగింది. మొత్తం మీద చూసినప్పుడు పథకానికి సంబంధించిన సమయాన్ని 10నుంచి 13 సంవత్సరాలకు అంటే 2032-33 వరకు పెంచడం జరిగింది. ఈ పథకానికి సంబంధించిన మార్పులనేవి పెట్టుబడులను సాధించడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపగలవు. అదే సమయంలో పథకానికి సంబంధించిన ప్రయోజనాలు ఆయా చిన్న సన్నకారు రైతులకు చేరడానికి దోహదం చేస్తాయి. మార్కెట్ లింకేజీలను అందించడానికి, కోతల అనంతరం అవసరమయ్యే ప్రజా మౌలిక సదుపాయాల వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవడానికిగాను ఏపిఎంసీ మార్కెట్లను స్థాపించడం జరిగింది.

విద్యుత్ మంత్రిత్వ శాఖ, నూతన & పునరుత్పాదక ఇంధన (రెన్యువబుల్ ఎనర్జీ)శాఖల కేబినెట్ మంత్రిగా పదవీబాధ్యతలు

న్యూఢిల్లీ, జులై 9:విద్యుత్ మంత్రిత్వ శాఖ, నూతన డ పునరుత్పాదక ఇంధన (రెన్యువబుల్ ఎనర్జీ)శాఖ కేబినెట్ మంత్రిగా రాజ్ కుమార్ సింగ్ గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు.

తనపై అత్యంత నమ్మకాన్ని ఉంచి, ఈ బాధ్యతలను తనకు అప్పగించినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు చెప్తూ, తాను అందుకు తగినట్టుగా విధులు నిర్వర్తిస్తానని ఆర్.కె. సింగ్ అన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో కొద్ది సేపు మాట్లాడుతూ, ప్రధానమంత్రి పెట్టిన విద్యుద్దీకరణ లక్ష్యాలను తాము అనుకున్న సమయానికన్నా ముందే సాధించామని, విద్యుత్, ఇంధన రంగాలకు చెందిన ఫలాలు సాధారణ పౌరులకు అందేలా కృషి చేస్తానని సింగ్ చెప్పారు.

పోలవరం పర్యటనకు సీఎం జగన్!

అమరావతి, జులై 10:ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్ ఈ నెల 14న పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ప్రాజెక్టు పనులు, ఎగువ కాఫర్ డ్యామ్ కారణంగా గోదావరి బ్యాక్ వాటర్ ప్రభావం, ముంపు గ్రామాలు, నిర్వాసితుల అంశంపై ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించనున్నట్టు సమాచారం. సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించేందకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్?తో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ పోలవరానికి వెళ్లారు.మరోవైపు వర్షాల సీజన్ ప్రారంభం కావటంతో గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద 27 మీటర్ల వద్ద నీటి మట్టం కొనసాగుతోంది. దీంతో కాఫర్ డ్యామ్ ఎగువన ఉన్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ముంపు గ్రామాల ప్రజల్ని ఖాళీ చేయించే పనులు జరుగుతున్నాయి.ఇదిఇలా ఉంటే.. పోలవరం ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసే దిశగా వడివడిగా పనులు సాగుతున్నాయి. కీలకమైన వరద నీరు మళ్లింపు ఇప్పటికే ప్రారంభించారు. డిసెంబర్ 2021 నాటికి పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు అనుగుణంగా మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రాజెక్టు పనులను శరవేగంగా చేస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన 42.5 మీటర్ల ఎత్తులో తలపెట్టిన కాపర్ డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేశారు.

సాగర్ లో ఆగిన విద్యుదుత్పత్తి

హైదరాబాద్ , జులై 10:తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదంపై మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ.. నాగార్జున సాగర్ లో తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తిని నిలిపివేసింది. జూన్ 29న అక్కడ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన జెన్ కో.. 30 మిలియన్ (3 కోట్ల) యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసింది. 11 రోజుల పాటు అది నిరాటంకంగా సాగింది.

కాగా, తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తి చేయడం రెండు రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసింది. అన్ని ప్రాజెక్టుల వద్ద రెండు రాష్ట్రాలు పోటాపోటీగా బలగాలను మోహరించాయి. ప్రాజెక్టులో నీటి మట్టం తక్కువగా ఉన్నా కూడా తెలంగాణ విద్యుదుత్పత్తి చేస్తోందని కేంద్రానికి, కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని లేఖలు రాసింది. అయితే, తెలంగాణ అవసరాల కోసం తమకున్న హక్కులు, నిబంధనల మేరకే జల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నామంటూ తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటు శ్రీశైలం ప్రాజెక్టుపైనా రెండు రాష్ట్రాలూ పోటాపోటీగా బోర్డుకు లేఖలు రాశాయి. ఇప్పటికే ఇరు రాష్ట్రాలు ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేస్తున్న సంగతి తెలిసిందే.

వురిమళ్ళ ఫౌండేషన్ - అక్షరాల తోవ

VURIMALLA FOUNDATION REGD. NO 228 OF 2019

జాతీయస్థాయి కథలు, కవితల పోటీ - 2021 ఫలితాలు

కీ॥శే॥ వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీ విజేతలు :

ప్రథమ బహుమతి : (కథ : ఆడబిడ్డ) శివప్రసాద్, హైద్రాబాద్.
ద్వితీయ బహుమతి : (కథ : వలసదు:ఖం) బి. కళాగోపాల్, నిజామాబాద్.
తృతీయ బహుమతి : (కథ : గురుత్వ ఆకర్షణ) అత్తలూరి విజయలక్ష్మి, హైద్రాబాద్.

ప్రోత్సహక బహుమతులు :

(కథ : మనిషికీ మనిషికీ మధ్య) చొక్కర తాతారావు, విశాఖపట్నం.
(కథ : ఎన్నుగర్ర) సాగర్ల సత్తయ్య, నల్లగొండ.
(కథ : నమ్మకమే నాన్న) ఆర్.సి. కృష్ణస్వామిరాజు, తిరుపతి
(కథ : నపుత్రికస్య-గతిర్నాస్తి) శైలజామిత్ర, హైద్రాబాద్.
(కథ : వార్షికోత్సవం) జి. రంగబాబు, అనకాపల్లి.

కీ॥శే॥ వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీ విజేతలు :

ప్రథమ బహుమతి : (అక్షయపాత్ర ఆగ్రహిస్తే..) వై.హెచ్.కె. మోహన్‌రావు, గుంటూరు.
ద్వితీయ బహుమతి : (నాలుగు రెక్కలపిట్ట) సాంబమూర్తి లండ, శ్రీకాకుళం.
తృతీయ బహుమతి : (వంటరి పిట్టనై) వాడపర్తి వెంకటరమణ, శ్రీకాకుళం.

ప్రోత్సహక బహుమతులు :

(వెతికిపెట్టండి) పద్మావతి రాంభక్త, విశాఖపట్నం.
(ఇప్పుడు) బి. కళాగోపాల్, నిజామాబాద్
(ఆరోగ్యలక్ష్మి) ఉప్పల పద్మ, మిర్యాలగూడ.

న్యాయ నిర్ణేత : శ్రీకంఠస్ఫూర్తి గారు, కాకినాడ
ప్రముఖ కథా రచయిత, కవి, కథా విశ్లేషకులు

ఈ కథల పోటీకి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక విదేశాల నుంచి కూడా విశేషమైన స్పందన రావడం చాలా సంతోషంగా వుంది. మొత్తం 210కి పైగా కథలు రావడం.... అందులోంచి అత్యుత్తమైన వాటికి బహుమతులు ప్రకటించడం జరిగింది. విజేతలకు శుభాకాంక్షలు...

న్యాయ నిర్ణేత : శ్రీకంఠస్ఫూర్తి గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

న్యాయ నిర్ణేత : శ్రీ దాట్ల దేవదానం రాజు గారు, యానాం
ప్రముఖ కవి, కథకులు, విమర్శకులు

ఈ కథల పోటీకి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక విదేశాల నుంచి కూడా విశేషమైన స్పందన రావడం చాలా సంతోషంగా వుంది. మొత్తం 250కి పైగా కవితలు రావడం.... అందులోంచి అత్యుత్తమైన వాటికి బహుమతులు ప్రకటించడం జరిగింది. విజేతలకు శుభాకాంక్షలు...

న్యాయ నిర్ణేత : శ్రీ దాట్ల దేవదానం రాజు గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ కథలు, కవితల పోటీల్లో పాల్గొని, విజయవంతం చేసిన రచయితలకు, కవులకు హృదయ పూర్వక ధన్యవాదాలు.

కీ॥శే॥ భోగోజు పురుషోత్తం - సముద్రమ్మ గార్ల స్మారక సాహితీ పురస్కారం - 2021 సం॥ గాను ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు డా॥ దిలావర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గారిని ఎంపిక చేయడ జరిగింది.

ఇట్లు :
వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ళ ఫౌండేషన్, ఖమ్మం.
సెల్ : 9441815722, 9494773969

జగన్, షర్మిల మధ్య మనస్పర్థలు లేవు: ఏపీ డిప్యూటీ సీఎం

అమరావతి, జులై 10:ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్, ఆయన సోదరి వైఎస్ షర్మిల మధ్య వివాదం పెట్టేందుకు ప్రయత్నించవద్దని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. జగన్, షర్మిలకు మధ్య ఎలాంటి వ్యత్యాసాలు, మనస్పర్థలు లేవని స్పష్టం చేశారు. వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి వివాదం తలెత్తిన నేపథ్యంలో జగన్, ఆయన సోదరి వైఎస్ షర్మిలకు మధ్య విభేదాలు ఉన్నాయంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య జల వివాదానికి చంద్రబాబు నాయుడే కారణమని ఆరోపించారు. ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్నప్పటికీ చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్‌కు ఆంధ్ర, తెలంగాణ అంటూ తేడాలు ఏమీ లేవని చెప్పారు. అందరం తెలుగువారమేనని, అందరం ఐక్యంగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం వచ్చాక 31.50 లక్షల మంది పేదలకు స్థలం ఇవ్వడమే కాకుండా, ఇళ్లు కూడా కట్టిస్తున్నారని ఆయన చెప్పారు.

కరోనా వుహాన్ ల్యాబ్‌లో అనుకోకుండా పుట్టి ఉండొచ్చట..

న్యూఢిల్లీ, జులై 10:మహమ్మారి కరోనా వైరస్ చైనాలోని వుహాన్ ల్యాబ్ పుట్టిందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం. అయితే, ల్యాబ్‌లో అనుకోకుండా ఇది పుట్టి ఉండొచ్చన్న వాదనను కూడా కొట్టిపడేయలేమని చెప్పడం గమనార్హం. అయితే, ల్యాబ్ నుంచే అది లీకైందని చెప్పే ఆధారాలు కూడా లేవన్నారు. సార్స్-కోవ్-2 వైరస్ జంతువుల నుంచి మనుషుల్లో ప్రవేశించిందన్న వాదనకు బలం చేకూర్చే కొన్ని శాస్త్రీయ అధారాలు మాత్రం ఉన్నట్టు శాస్త్రవేత్తల బృందం తెలిపింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం, బ్రిటన్‌లోని ఎడిన్‌బరో యూనివర్సిటీ, అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీ, చైనాలోని జియావోటాంగ్-లివర్‌పూర్ యూనివర్సిటీలతో కలసి ప్రపంచవ్యాప్తంగా పలు యూనివర్సిటీలు, పరిశోధక సంస్థలకు చెందిన 21 మంది శాస్త్రవేత్తలు కరోనాపై ఇప్పటి వరకు లభించిన శాస్త్రీయ ఆధారాలను పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు.

వెద వరిసాగుపై రైతులకు ఎమ్మెల్యే భగత్ అవగాహన

నల్లగొండ, జులై 10: : వెదజల్లే పద్ధతిలో వరిసాగు విధానంపై నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ రైతులకు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో వెదజల్లే పద్ధతిలో వరిసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే స్వయంగా పొలంలో దిగి వరి విత్తనాలను వెదజల్లారు. అనంతరం ఈ పద్ధతిలో సాగుచేస్తే రైతులకు ఒనగూడే ప్రయోజనాలను వివరించారు. సాగు ఖర్చులు తగ్గుతుండటం, దిగుబడి పెరుగుతుండటం, పంట కాలం కూడా 10 నుంచి 15 రోజుల ముందే చేతికి రావడం వంటి లాభాలను తెలియజేశారు.

ఈ నెల 22 నుంచి పార్లమెంట్ వద్ద నిరసనలు : రాకేశ్ తికాయిత్

న్యూఢిల్లీ, జులై 10: ఈ నెల 22 నుంచి పార్లమెంట్ వద్ద 200 మంది రైతులతో పార్లమెంట్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయిత్ శనివారం ప్రకటించారు. వ్యవసాయ చట్టాలపై కేంద్రం చర్చించాలనుకుంటే.. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. చర్చలు జరుగకపోయినా.. ఫలప్రదం కాకపోయినా రైతులు నిరసనలు చేపడుతారన్నారు. చట్టాలపై రైతులు ప్రభుత్వంతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే.. ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.

ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రైతులతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన నేపథ్యంలో బీకేయూ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ చట్టాల సమస్యపై ఐక్యరాజ్య సమితిని సంప్రదిస్తామని తాము చెప్పలేదన్నారు. జనవరి 26న జరిగిన ఘటనపై దర్యాప్తునకు సంబంధించి మాట్లాడుతూ.. 'దేశంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టే సంస్థ ఏదైనా ఉందా?.. లేక విషయాన్ని యూఎన్ దృష్టికి తీసుకువెళ్లాలా?' అని పేర్కొన్నామని స్పష్టం చేశారు. గతేడాది కేంద్రం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ బిల్లులను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని సరిహద్దుల్లో నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

1 వ ఇండియా-యుకె ఫైనాన్షియల్ మార్కెట్స్ డైలాగ్‌పై ఉమ్మడి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 9:భారతదేశం మరియు యుకె ఫైనాన్షియల్ మార్కెట్స్ డైలాగ్ ('ది డైలాగ్') ప్రారంభ సమావేశాన్ని నిన్న సాయంత్రం వర్చ్యువల్ విధానంలో నిర్వహించారు. ఆర్థిక రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు 2020 అక్టోబర్‌లో 10 వ ఎకనామిక్ అండ్ ఫైనాన్షియల్ డైలాగ్ (ఇఎఫ్‌డి) లో ది డైలాగ్ ఏర్పాటైంది. ఇటీవల జరిగిన రెండు దేశాల ప్రధాన మంత్రుల సమావేశంలో ఇరు దేశాలు అవలంబించిన 2030 రోడ్‌మ్యాప్‌లో ఆర్థిక సహకారం అనేది ఒక ముఖ్యమైన పునాది. అలాగే ఇండియా-యుకె ఫైనాన్షియల్ మార్కెట్ డైలాగ్ ఈ ఆర్థిక సహకారంలో ఒక కీలక అంశం. రెండు సేవలను నడిపే ఆర్థిక వ్యవస్థల ప్రకారం, భారతదేశం మరియు యుకె మధ్య ఆర్థిక సేవల సహకారం బలోపేతం కావడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ అథారిటీ, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీతో సహా భారత మరియు యుకె స్వతంత్ర నియంత్రణ సంస్థలు డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ మరియు ఫైనాన్షియల్ కండక్ట్ అథారిటీ భాగస్వామ్యంతో భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ, హెచ్ఎం ట్రెజరీకి చెందిన సీనియర్ అధికారులు ఈ సంభాషణకు నాయకత్వం వహించారు. ఇందులో పాల్గొన్న భారత్, యుకెకి చెందిన వారు అభిప్రాయాలను ఇచ్చి పుచ్చుకున్నారు.

నాలుగు ఇతివృత్తాలపై దృష్టి సారించిన ప్రభుత్వానికి ప్రభుత్వ చర్చతో సంభాషణ ప్రారంభమైంది:(1) గిఫ్ట్ (గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ) సిటీ, భారతదేశపు ప్రధాన అంతర్జాతీయ ఆర్థిక కేంద్రం, (2) బ్యాంకింగ్ మరియు చెల్లింపులు, (3) భీమా (4)) మూలధన మార్కెట్లు. ప్రభుత్వానికి ప్రభుత్వానికి సంబంధించిన చర్చను అనుసరించి, ప్రైవేటు రంగ భాగస్వాములను చర్చకు ఆహ్వానించారు. సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ క్యాపిటల్ మార్కెట్స్ వర్కింగ్ గ్రూప్ భారత కార్పోరేట్ బాండ్ మార్కెట్లో తమ పనితీరును ప్రదర్శించింది, ఇండియా-యుకె ఫైనాన్షియల్ పార్టనర్‌షిప్ యుకె-ఇండియా ఆర్థిక సేవల సంబంధంపై వారి సిఫార్సులను సమర్పించింది.

సమావేశంలోయుకె-ఇండియా గిఫ్ట్ సిటీ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌లో పురోగతిపై చర్చించారు. కేంద్రంలో పెరిగిన యుకె పరిశ్రమ ఉనికికి తోడ్పడే లక్ష్యంతో స్థిరమైన ఫైనాన్స్ మరియు ఫిన్‌టెక్‌తో సహా మరింత సహకారం కోసం రెండు వైపులా అంగీకరించారు.

కోవిడ్ -19 మహమ్మారి సమయంలో స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో బ్యాంకింగ్ రంగం పోషించిన కీలక పాత్రను ఇరు పక్షాలు గుర్తించాయి.

కోవిడ్ -19 ప్రభావంపై దేశీయ నవీకరణలు, భారతీయ మార్కెట్లో పెరిగిన యుకె పెట్టుబడులను ప్రోత్సహించే అవకాశాలు, యుకె సాల్వెన్సీ ఎఎ కాల్ ఫర్ ఎవిడెన్స్ సహా భీమా రంగానికి సంబంధించిన విషయాలను ఈ సమావేశంలో చర్చించారు.

హోల్‌సేల్ మార్కెట్స్ రివ్యూ, లార్డ్ హిల్ లిస్టింగ్స్ రివ్యూ ద్వారా రెగ్యులేటరీ సంస్కరణలపై యుకె పురోగతిని వివరించింది. ప్రత్యక్ష జాబితాల విధానాన్ని అమలు చేయడంపై భారతదేశం నుండి వచ్చిన నవీకరణతో సహా, సరిహద్దు కార్యకలాపాలకు అవకాశాలపై అర్థవంతమైన చర్చ జరిగింది. రాబోయే నెలల్లో ఈ అంశాలపై ద్వైపాక్షికంగా జరిగే చర్చల్లో పాల్గొనడానికి రెండు వైపులా అంగీకరించాయి. తదుపరి ఈఎఫ్టి, భవిష్యత్ ఇండియా-యుకె ఎఫ్‌టిఎ కోసం చర్చల ప్రారంభం రెండూ ఈ ఏడాది చివర్లో జరుగుతాయని భావిస్తున్నారు.

తెలంగాణలో మరోసారి జ్వర సర్వే

హైదరాబాద్ , జులై 10:తెలంగాణలో కరోనా మహమ్మారి తగ్గింది. అయితే, థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉందని నిపుణుల హెచ్చరిక నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం నుంచి కరోనా మహమ్మారిని పూర్తిగా తరిమేసేందుకు మరోసారి జ్వరసర్వే నిర్వహించాలని వైద్యారోగ్యశాఖ అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. గతంలో నిర్వహించిన జ్వరసర్వేతో వైరస్‌ను ముందుగానే కట్టడి చేయగలిగామని, ఇప్పటికీ వైరస్ ప్రభావం ఉన్న కొద్దిపాటి ప్రాంతాల్లో మరోసారి సర్వే నిర్వహించాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలో కరోనా నియంత్రణ, వైద్యారోగ్య పరిస్థితులపై ప్రగతిభవన్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా కరోనా వ్యాప్తికి ఇప్పటికీ సరైన కారణాలను ఎవరూ గుర్తించలేకపోతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. కరోనా అంతుచిక్కని సమస్యగా మారిందని, దాన్ని కట్టడి చేయటంపై ప్రభుత్వాలకు సంపూర్ణ అవగాహన కరువైందని పేర్కొన్నారు. 'ఏ వేరియంట్, ఏ వేవ్, ఎప్పుడొస్తదో ఎందుకు వస్తదో ఎంతవరకు విస్తరిస్తదో తెలుస్తలేదు. ఏ రోగానికైనా దాని కారణం దొరికితే నివారణకు మార్గం సుగమం అయితది. కరోనా రోగ కారణం, దాని లక్షణం మొత్తంగా కరోనా స్వరూపం, పర్యవసానాలు అర్థం కాని పరిస్థితి ఉన్నది. కరోనా నియంత్రణ చాలా సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనే రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలి. కరోనా నియంత్రణకు నూతన మార్గాలను అనుసరించాలె. కొత్త వేరియంట్ల పేరుతో వేవ్‌ల రూపంలో దశలవారీగా వస్తున్న కరోనా నియంత్రణకు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ప్రజలను కరోనా బారినుంచి రక్షించుకునే చర్యలను చేపట్టాలి' అని సీఎం స్పష్టంచేశారు.

మన సరిహద్దు రాష్ట్రాల్లో కరోనా ఇంకా పూర్తిస్థాయిలో నియంత్రణలోకి రాలేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో కరోనా ప్రమాదం పొంచే ఉన్నదని తెలిపారు. అలాంటి ప్రాంతాలను గుర్తించి శాస్త్రీయ అధ్యయనం చేసి, కరోనా విస్తరణకు గల కారణాలను లోతుగా పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం ఈ నెల 11, 12, 13 తేదీల్లో కరోనా ప్రభావిత సరిహద్దు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.

రామప్పకు యునెస్కో గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నాం : మంత్రి సత్యవతి

వరంగల్, జులై 10:: ఉమ్మడి వరంగల్‌లో ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలు అనేకం ఉన్నాయి. దేశం తరపున యునెస్కోకు వెళ్ళిన రెండు ప్రతిపాదనల్లో మన రామప్ప ఆలయం ఉండడం మనకు గర్వ కారణము. రామప్పకు యునెస్కో గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

యునెస్కో వారసత్వ కట్టడాల జాబితాలో భారతదేశం నుంచి వెళ్లిన రెండు ప్రతిపాదనల్లో ఒకటి తెలంగాణకు చెందిన ప్రఖ్యాత రామప్ప దేవాలయం ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు యునెస్కో కట్టడాల గుర్తింపు సమావేశాలు ప్యారిస్‌లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు రావాలని మంత్రి సత్యవతి నేడు ఆ ఆలయాన్ని సందర్శించి శ్రీ రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామప్ప కళా నైపుణ్యాన్ని అధికారులు మంత్రికి వివరించారు. ఆ తరవాత దేవాలయ ప్రాంగణ పరిధిలో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

రామప్ప ఆలయ నిర్మాణంలో ఎంతో గొప్ప కళానైపుణ్యం ఉందన్నారు. శివుడు నెలకొన్న గర్భగుడిలో వెంటిలేషన్ సదుపాయం లేకున్నా లోపల వెలుగు ఉండేలా దీనిని అద్భుతంగా నిర్మించారు. 800 ఏళ్లుగా ఇక్కడి రాయి రంగు కూడా మారకపోవడం మరొక విశిష్టత అని పేర్కొన్నారు. అందుకే ఇంత విశిష్టమైన రామప్పను ప్రపంచ స్థాయి సంపదగా గుర్తించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. అయితే ఈ ఆలయం విశిష్టతను తెలిపే విధంగా మ్యూజియం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రామప్ప చెరువును రిజర్వాయర్‌గా మార్చిన తరవాత ఈ ప్రాంతంలో వ్యవసాయం పెరిగే అవకాశం ఉన్నది. ఇందుకోసం ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సత్యవతి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంత్రి సత్యవతితో పాటు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు ఎస్పీ సాయి చైతన్య, స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి : సందీప్ కుమార్ సుల్తానియా

జోగులాంబ గద్వాల, జులై 10:: అధికారులు వచ్చినప్పుడు మాత్రమే అభివృద్ధి పై ఫోకస్ పెట్టకుండా అన్ని రోజులు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా సూచించారు. పల్లె ప్రగతిలో భాగంగా గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని సందీప్ కుమార్ సుల్తానియా సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు.

2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ఒక శానిటేషన్ కమిటీ ఉంటుందని అందరూ కూడా దానిపై దృష్టి సారించాలన్నారు. గ్రామంలో సర్పంచ్ పనిచేయక పోతే ప్రశ్నించే తత్వం గ్రామంలో ఉండాలని అప్పుడే గ్రామ అభివృద్ధి సజావుగా ఉంటుందన్నారు. మీ గ్రామం బాగుంటే మీరు బాగుంటారు, మీ పిల్లలు బాగుంటారు, చెట్లు దేనికి అనేదానిపై గ్రామస్తులకు వివరించారు. చెట్ల వల్ల కాలుష్యం తగ్గడం, ఆక్సిజన్ పుష్కలంగా అందుతుందని తెలిపారు. హరితహారం లో ప్రతి ఒక్కరు చెట్లను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శృతి ఓజా, అదనపు కలెక్టర్ శ్రీ హర్ష, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ప్రగతి భవన్.. కల్వకుంట్ల ప్రైవేటు లిమిటెడ్ కార్యాలయమా?: రేవంత్

హైదరాబాద్ , జులై 10:కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన కాంట్రాక్ట్ నర్సులను ప్రభుత్వం తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

'కరోనా సమయంలో దేవుళ్లని పొగిడిన స్టాఫ్ నర్సులు ఇయ్యాల రోడ్డున పడి కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

ప్రగతి భవన్.. ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయమా లేక, కల్వకుంట్ల ప్రైవేటు లిమిటెడ్ కార్యాలయమా కేసీఆర్? 1600 మంది స్టాఫ్ నర్సులను విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాను' అని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

కాగా, తమను ప్రభుత్వం అన్యాయంగా విధుల నుంచి తొలగించిందంటూ కాంట్రాక్ట్ నర్సులు నిన్న హైదరాబాదులో డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుండగా పోలీసుల అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు నర్సులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు చర్యపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జికా వైరస్ లక్షణాలు ఇవే..

హైదరాబాద్ , జులై 10:దేశంలో ఓవైపు కరోనా మహమ్మారితో పోరాడుతుంటే.. మరోవైపు కేరళలో జికా వైరస్ కేసులు బయటపడటం కలకలం రేపుతోంది. జికా వైరస్ కేసుల సంఖ్య 14కు చేరింది. మొదట ఓ 24 ఏళ్ల గర్భిణిలో జికా వైరస్ లక్షణాలను గుర్తించారు. ఆమెతోపాటు మరికొందరి శాంపిళ్లను పుణే వైరాలజీ ల్యాబ్‌కు పంపగా.. మొత్తం 14 మందికి జికా వైరస్ ఉన్నట్టుగా తేలింది.

దోమ కాటు వలన వ్యాప్తి చెందుతున్న జికా.. డెంగ్యూ, మలేరియా మాదిరిగానే ఒక రకమైన వైరస్. ఇది ప్రధానంగా ఈడెస్ దోమల ద్వారా వస్తుంది. ఈ జికా వైరస్‌కు పగటిపూట కుట్టే దోమలే కారణమని నిపుణులు చెబుతున్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందడానికి కూడా ఇదే దోమ కారణం. జికా వైరస్‌ను 1947 లో ఆఫ్రికాలో మొదటగా గుర్తించారు. సాధారణంగా ఈ వైరస్ ఈడెస్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని వైద్యులు చెబుతున్నారు. జికా ను ప్రపంచ ఆరోగ్య సంస్థ 2016లో పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది.

జికా వైరస్ సోకితే జ్వరం, దద్దుర్లు, కండ్ల కలకలు, కీళ్ల నొప్పులు, తల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. జికా వైరస్ ఏడెస్ దోమ వల్ల మనుషులకు వ్యాప్తి చెందుతోంది. ఏడెస్ దోమలు నిల్వ ఉన్న నీటిలో సంతానోత్పత్తిని చేస్తాయి. జికా వైరస్ రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ బారినపడిన వారిలో కొన్నిసార్లు ఎటువంటి లక్షణాలను కనిపించకపోవచ్చు. జికా వైరస్ గర్భవతులకు చాలా ప్రమాదం. కడుపులో పెరుగుతున్న బిడ్డపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ నియంత్రణకు ఎటువంటి టీకాలు కాని, మందులు కాని ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు.

జికా సోకిన వారిలో కనిపించే మొదటి లక్షణం జ్వరం. డెంగ్యూ బారిన పడిన వారికి ఉన్న లక్షణాలే జికా సోకిన వారిలోనూ ఉంటాయి. అయితే, మొదట రోగ నిర్ధారణ చేయడం చాలా కష్టం. చాలా మంది రోగులు ఫ్లూ లక్షణాలుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. తాము జికా బారిన పడ్డామని తెలుసుకునేందుకు చాలా సమయం పడుతుంది. జికా బారిన పడిన వారిలో తీవ్రమైన జ్వరం, తరచుగా ముక్కు కారడం, తలనొప్పి, దద్దుర్లు ఒక వారం పాటు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలి. కొంతమందికి కండ్ల కలక, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి కూడా వస్తుంది. దీని బయటపడేందుకు రెండు నుంచి ఏడు రోజుల సమయం పడుతుంది. జికా వైరస్ శరీరంలోకి ప్రవేశించాక.. మెదడు, వెన్నుపాము ఇన్‌ఫెక్షన్లు వస్తాయి. నాడీ సంబంధిత రుగ్మతలు ఏర్పడుతాయి. దీని వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలిపారు.

మరోసారి తన మానవతను చాటుకున్న మంత్రి కొప్పుల

కరీంనగర్ జులై 10 (నేటినిజం ప్రతినిధి): మంత్రి కొప్పుల ఈశ్వర్ మరోసారి తన మంచి మనసును, మానవతను చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూర్ గ్రామానికి చెందిన శంకరయ్య కుమార్తె జింక తన్మయ చిన్నతనంలోనే రెటినైటిస్ స్పిగ్ మెంటోస్ వ్యాధితో కంటిచూపును కోల్పోయింది. అయినప్పటికీ ఏ మాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎంకామ్ పూర్తి చేసింది. ప్రస్తుతం సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతోంది. అయితే ఆన్‌లైన్ క్లాసులు వినేందుకు ల్యాప్‌టాప్ కొనలేని పరిస్థితుల్లో ఉన్నానని, కుటుంబం తీవ్ర పేదరికంలో ఉందని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు 15 రోజుల క్రితం తన్మయ తెలిపింది. తన్మయ బాధను అర్థం చేసుకున్న మంత్రి కొప్పుల.. దివ్యాంగుల శాఖ నుంచి రూ. 50 విలువ చేసే ల్యాప్‌టాప్‌ను ఆమెకు శనివారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు తన్మయ కృతజ్ఞతలు తెలిపింది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబ్‌నగర్, జులై 10:సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పర్యటించారు. పట్టణంలోని 35వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్.. చెత్తను తొలగించి, మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. పట్టణాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అన్ని వార్డుల్లో శానిటేషన్ పనులు చేపట్టాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ కొరత రాకుండా.. చెట్లను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, గద్దె నీరజ రాణి, బాలు నాయక్, గంగాధర్, గద్దె రవి, రాజశేఖర్, యాళ్ల మురళీధర్ రెడ్డి, ఇస్మాయిల్, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్-ఇంటర్ గ్రేడ్ల కేటాయింపులో ఏపీ కీలక నిర్ణయం?

అమరావతి, జులై 10:టెన్త్,ఇంటర్ గ్రేడ్ల కేటాయింపువిషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. కరోనా వ్యాప్తి కారణంగా ఏపీ సర్కారు పదో తరగతి,ఇంటర్ పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే టెన్త్,ఇంటర్ విద్యార్థుల మార్కులకు 30శాతం వెయిటేజీ,ఇంటర్ ఫస్ట్ ఇయర్ మార్కులకు 70శాతం వెయిటేజీ ఇచ్చి మార్కులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్ల కేటాయింపునకు ఏర్పాటు చేసిన ఛాయరతన్ కమిటీ కసరత్తు తుది దశకు చేరుకున్నది.

ఫార్మెటివ్ మార్కుల ఆధారంగా గ్రేడ్లు ఇవ్వాలన్న నిర్ణయానికి కమిటీ వచ్చినట్లు సమాచారం. పదో తరగతి విద్యార్థులకు అధికారులు రెండు ఫార్మెటివ్ పరీక్షలను నిర్వహించారు. అయితే ఫార్మెటివ్ 1 పరీక్షలో ఎక్కువ మార్కులు వచ్చిన 3సబ్జెక్టులను తీసుకుని ఆ మార్కుల యావరేజ్ లెక్కిస్తారు.

ఇలానే ఫార్మెటివ్ 2కు సైతం చేస్తారు. ఉదాహరణకు 50 మార్కులకు నిర్వహించిన ఫార్మెటివ్-1 పరీక్షలో ఓ విద్యార్థికి సరాసరి మార్కులు 35,ఫార్మెటివ్-2 పరీక్షలో 40 మార్కులు వస్తే మొత్తం కలిపి 75 మార్కులుగా పరిగణిస్తారు. అయితే ఈ మార్కుల ఆధారంగా ఆ విద్యార్థికి సబ్జెక్ట్ గ్రేడ్,మొత్తం గ్రేడ్ ఇవ్వనున్నారు.

12న సైకిళ్ల ర్యాలీతో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-జిల్లా డీసీసీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఈనెల 12న జిల్లా వ్యాప్తంగా సైకిల్ ర్యాలీలతో నిరసన తెలుపుతామనిజిల్లా డీసీసీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున ఆది శ్రీనివాస్ నివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డీజిల్, పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్గిల్ లేక్, చేనేత విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీగా రావడం జరుగుతుందని వారు అన్నారు

బిజెపి ప్రభుత్వం 2014 నుంచి నిత్యం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూవస్తుందని దీని వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు

. తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరి గాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, రామ్ గోపాల్ రావు, మోడిగే చంద్రశేఖర్, పాత సత్య లక్ష్మి, సగ్గు పద్మ, బొడ్డు రాములు, నాగుల విష్ణు,చిలువేరీ శ్రీనివాస్, కనికరపు రాకేష్, వస్తాది కృష్ణ, కొలకనీ రాజు, ఎర్రం ఆగయ్య, వనపర్తి శంకర్, నగునూరి అశోక్, ప్రభాకర్ రెడ్డి, పిట్టల మల్లేశం, బోనాల రమేష్, తదితరులు ఉన్నారు

లచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రజాప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, జులై 9: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గత వారం రోజుల క్రితం కరోనాతో పోరాడి మృతి చెందాడు. అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భంగా దానిని గ్రహించి కట్ట లచ్చయ్య కుటుంబాన్ని శుక్రవారం టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . చిన్న వయసులోనే లచ్చయ్య చనిపోవడం బాధాకరమని మృతునికి ఇద్దరు చిన్న పిల్లలనుచూసి చలించిపోయారు. అతని కుటుంబానికి రుద్రవరం టిఆర్ఎస్ పార్టీ తరఫున 25 కేజీల బియ్యం అందజేశారు. అలాగే స్థానిక సర్పంచ్ ఊర డి రామ్ రెడ్డి తన వ్యక్తిగతంగా రెండు వేల రూపాయలు అతని కుటుంబానికి అందించి తమ ఉదారతను చాటుకున్నారు. , ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ రుద్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు మెడికల్ రాజిరెడ్డి మాజీ వార్డు సభ్యులు తాడెం లచ్చయ్య దాన పల్లి రవీందర్ గుండెల్లి రాజు . కట్ట ఎల్లయ్య గజ్జల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

-పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

పిలుపు మేరకు ఈ నెల 12 వ తేదీన ఉదయం 11:00 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచేలా పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ లు అన్నారు, శనివారం చందుర్తి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా సైకిల్ యాత్ర ద్వారా నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు, ఈ సైకిల్ ర్యాలీ కే పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు,

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి,నాయకులు గొట్టే ప్రభాకర్,నేతి కుంట జలపతి,పులి సత్యం,అంచ శ్రీహరి రెడ్డి,మ్యాకల గణేష్,బొజ్జ మల్లేశం,వేల్పుల దేవస్వామి,సనీటి ప్రసాద్,ధర్మపురి శ్రీనివాస్,నాగం శ్రీనివాస్, శంకర్ రెడ్డి,నీరటి ప్రసాద్,ఏసు దాసు,భీమరాజు కనకరాజు,అంజయ్య,పొంచేట్టిశంకర్,సాయి రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

బిఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వ, 27వ డివిజన్ల లో జింకోవీట్ ట్యాబ్లెట్లు పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని హుస్సేనీ పురలోని నేషనల్ ప్యాలెస్ లో 5వ, 27వ డివిజన్లలో శనివారం బిఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జింకోవీట్ ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్, ఎంబఎం సీనియర్ నేత మహమ్మద్ అబ్బాస్ సమి మాట్లాడుతూ కరోనా రెండో దశ డెల్టా వేరియంట్ నేపథ్యంలో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు జింకోవిట్ ట్యాబ్లెట్లు దోహద పడుతాయాన్నారు. మాతా, శిశు ఆసుపత్రి ఏవో, మాజీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మహమ్మద్ అలీమ్ మాట్లాడుతూ డాక్టర్ బిఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.

సుమారు 500 కుటుంబాలకు జింకోవీట్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బిఎన్ రావు, ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ ఝాన్సీ, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రాంకిరణ్, 5వ డివిజన్ యువ నాయకుడు మహమ్మద్ అజ్జర్ దబీర్, కాజమ్ అలీఖాన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

కీలక రాష్ట్రాల ఎన్నికలకు ముందు భారీ ప్రక్షాళనకు కాంగ్రెస్ సన్నద్ధం

న్యూఢిల్లీ, జులై 10: యూపీ, పంజాబ్ సహా త్వరలో జరగనున్న కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీని సంస్థాగతంగా సమూలంగా ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ అగ్రనాయకత్వం భావిస్తోంది. ప్రాంతీయ నేతలను ప్రోత్సహిస్తూ గాంధీ కుటుంబ సభ్యులను అత్యున్నత పార్టీ పదవిని చేపట్టేలా కీలక మార్పులకు తెరతీయాలని యోచిస్తోంది. సీనియర్ నేతలు సచిన్ పైలట్, మల్లిఖార్జున్ ఖర్గే, టీఎస్ సింగ్ దేవ్ వంటి సీనియర్ నేతలను జాతీయ రాజకీయాల్లోకి తీసుకువచ్చి పార్టీని ముందుండి నడిపించేలా వారికి క్రియాశీలక బాధ్యతలను అప్పగించాలని భావిస్తోంది.

అసెంబ్లీ ఎన్నికలకు ముందే సంస్థాగతంగా పార్టీని చక్కదిద్దే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడుగులు వేస్తోంది. పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్, సిద్ధూల మధ్య, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోత్, సచిన్ పైలట్ మధ్యన విభేదాలు తీవ్రతరం కావడంతో తలనొప్పులు ఎదుర్కొన్న కాంగ్రెస్ ఇక పార్టీని ఐక్యంగా పటిష్టంగా ముందుకునడిపించే టీంపై కసరత్తు సాగిస్తోంది. పార్టీలో పాతతరం, యువనేతల మధ్య సమతూకం పాటిస్తూ జీ 23గా పేరొందిన అసంతృప్త నేతలు లేవనెత్తిన అంశాలపైనా కాంగ్రెస్ హైకమాండ్ దృష్టిసారిస్తోంది.

కేటీఆర్.. నువ్వే కొత్త బిచ్చగాడివి: మధు యాష్కి

హైదరాబాద్ , జులై 10:ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ కాంగ్రెస్ నేతలను తిట్టడమే వీరు పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు మధు యాష్కి కాంగ్రెస్ నేతలను కొత్త బిచ్చగాళ్లుగా పేర్కొన్న కేటీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త బిచ్చగాళ్లం తాము కాదని? నీవే కొత్త బిచ్చగాడివి కేటీఆర్ అని అన్నారు. రోజుకో వేషం వేసుకుంటూ, పూటకో అబద్ధం చెపుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నావని మండిపడ్డారు.కాంగ్రెస్ లో గెలిచి, అధికార పార్టీకి అమ్ముడుపోయిన నేతలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెపుతామని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో పాటు నిత్యావసరాల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయని? బీజేపీ, టీఆర్ఎస్ లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

మచిలీపట్నంలో ఉద్రిక్తత.. టీడీపీ నేత కొల్లు అరెస్ట్

అమరావతి, జులై 10:టీడీపీ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్రను పోలీసులు అరెస్ట్? చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో అధికారులు ఆక్రమణల తొలగింపు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. పట్టణంలోని చింతచెట్టు సెంటర్ వద్ద మున్సిపల్ అధికారులు ఆక్రమణలు తొలగిస్తుండగా, టీడీపీ నేత కొల్లు రవీంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ సానుభూతిపరుల దుకాణాలు తొలగించడం ఏంటని ఆయన అధికారులను ప్రశ్నించారు. బాధితులకు మద్దతుగా పార్టీ కార్యకర్తలతో కలిసి అక్కడే రోడ్డుపై బైఠాయించారు. ఆక్రమణల తొలగింపును అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, కొల్లు రవీంద్రకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఆయనను పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

అధిక జనాభా భారం కాదు, కొండంత అండ కావాలి

(11 జూలై 'ప్రపంచ జనాభా దినం' సందర్భంగా)

నేడు ప్రపంచ జనాభా 7.88 బిలియన్లు దాటుతుండగా, భారతదేశ జనాభా 1.39 బిలియన్ల మార్కు దాటుతూ పరుగులు పెడుతోంది. చైనా దేశ జనాభా 1.45 బిలియన్లతో ప్రథమ స్థానంలో ఉండగా, ఇండియా జనాభాలో ద్వితీయ స్థానంలో, అమెరికా 33.20 కోట్లతో తరువాత స్థానంలో నిలుస్తున్నాయి. సెప్టెంబర్-2020లో ప్రపంచ జనాభాలో 4.45 బిలియన్ల (అనగా 57 శాతం) జనాభా 10 దేశాల్లోనే ఉందని గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ జనాభా ఒక బిలియన్ చేరడానికి 2 మిలియన్ల సంవత్సరాలు పట్టగా, 7 బిలియన్లు నమోదు కావడానికి 200 ఏండ్లు మాత్రమే తీసుకొందనే విషయం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 1955-65 మధ్య జనాభావృద్ధి రేటు సాలీన 1.8 శాతం ఉండగా, 1965-70 మధ్య 2.1 శాతం, 2010-15 మధ్య కాలంలో 1.2 శాతానికి పడిపోయింది. నేడు జనాభావృద్ధి రేటు ఏడాదికి 1.1 శాతం ఉండవచ్చని అంచనా. భూగ్రహపు సుస్థిర ఉనికి కోసం జనాభా 8 బిలియన్లు మాత్రమే ఉండాలని, ఈ మార్కు దాటినపుడు ధరణిపై అధిక జనాభా ఉన్నట్లు, ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉన్నట్లుగా భావించాలి. 2050 నాటికి ప్రపంచ జనాభా 9-10 బిలియన్లకు చేరవచ్చని ఐరాస అంచనా వేస్తూ హెచ్చరిస్తున్నది. ప్రపంచ జనాభా 8 బిలియన్లు దాటకుండా జాగ్రత్త పడాలని ప్రపంచ దేశాలను ఐరాస కోరుతున్నది. 1980ల్లో జననాల రేటు ఏడాదికి 139 మిలియన్లు, 2011లో 135 మిలియన్లు ఉండగా, మరణాల రేటు సాలీన 56 మిలియన్లుగా నమోదు అవుతున్నది. 2012 వివరాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 పురుషులు : 900 మహిళలుగా ఉండడం ప్రమాదకరమని భావించాలి.

1804లో ప్రపంచ జనాభా ఒక బిలియన్ ఉండగా, 1927లో 2 బిలియన్లు, 1960లో 3 బిలియన్లు, 2000లలో 6 బిలియన్లు, నేడు 7.88 బిలియన్లుగా ఉన్నది. ప్రపంచ జనాభాలో 15 ఏండ్ల లోపు జనాభా 26.3 శాతం, 15-64 మధ్య వయస్కులు 65.9 శాతం, 65 ఏండ్లు దాటిన జనాభా 7.9 శాతం ఉన్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం నేడు ప్రపంచ సగటు జీవితకాలం 72.81 ఏండ్లు (ఇండియా 69 ఏండ్లు) ఉంది. ప్రపంచ జనాభాలో 18.4 శాతం కడు పేదరికంలో, 12.3 శాతం పోషకాహార లోపంతో బతుకుతున్నారని విశ్లేషించబడింది. జనసాంద్రతలో సింగపూర్ (ఒక చదరపు కిమీకు 8,033 జనాభా) అగ్రస్థానంలో ఉండగా 10వ స్థానంలో (చదరపు కిమీ 420) ఇండియా ఉన్నది. జనాభా మరియు జనసాంద్రత కలిపిన గణాంకాల ప్రకారం అన్ని దేశాల్లోకి భారత్ ప్రథమ స్థానంలో ఉన్నది. ఇప్పటి వరకు భూమిపై 100 బిలియన్ల జనులు జీవించారని అంచనా వేశారు. కరోనా మహమ్మారి ప్రళయ వేళ 2వ అల తగ్గుతున్న సంతోష క్షణాల్లో 3వ అల విజృంభించవచ్చనే భయం నడుమ ప్రపంచ జనులు అయోమయ స్థితిలో నిస్సహాయతతో కాలం గడపడం జరుగుతున్నది. కోవిడ్-19 కారణంగా గోరుచుట్టుపై రోకలి పోటులా పేదప్రజల సమస్యలు రెట్టింపు కావడం జరుతున్నది. కరోనా లాక్‌డౌన్లు, కర్ఫ్యూలు, క్రమశిక్షణలతో 12 మిలియన్ల మహిళలు కుటుంబ నియంత్రణకు దూరం అయ్యారని తెలుస్తున్నది.

11 జూలై 1987న ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరిన వేళ ప్రపంచ బ్యాంకు అధికారి కె.సి. జచరియా సూచన మేరకు, జానాభా విస్ఫోటన ప్రతికూలతలను చర్చించడానికి ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 11 జూలై 1989 రోజు నుంచి ప్రతి ఏట 'ప్రపంచ జనాభా దినం' పాటించుట జరుగుతున్నది. జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న సమస్యలైన పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, లింగ అసమానతలు, మాతాశిశు మరణాలు, ఆరోగ్య సమస్యలు, లైంగిక అవిద్య, బాల్య వివాహాలు, బాలికల అవిద్య, పట్టణీకరణ, యస్‌టిడి వ్యాధులు, కుటుంబ నియంత్రణలో అవగాహన లేమి, మానవ హక్కుల ఉల్లంఘనలను అవగాహన కల్పించడానికి ఈ వేదికను ఉపయోగించు కోవడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా ప్రతి ఏట 83 మిలియన్లు పెరుగుతూ, 2030 నాటికి 8.6 బిలియన్లు చేరవచ్చని అంచనా. ప్రపంచ జనాభా దినం-2021 నినాదంగా 'రైట్స్ అండ్ ఛాయిసెస్ ఆర్ ది ఆన్సర్' అనే అంశాన్ని తీసుకున్నారు. జనాభావృద్ధిని అరికట్టటలో సంతానోత్పత్తి రేటుతో పాటు పునరుత్పత్తి ఆరోగ్యం, మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలి.

139 కోట్ల జనాభా దాటిన ఇండియా జనాభాలో 2వ స్థానంలో నిలుస్తూ, మరో నాలుగు దశాబ్దాల్లో ప్రథమ స్థానం చేరటానికి ఉకరలు వేస్తున్నది. ప్రపంచ జనాభాలో 17 శాతం జనాభా భారత్‌లోనే ఉన్నది. సగటు జీవిత కాలం పెరుగుతున్న ఈ ఆధునిక తరుణంలో జనాభావృద్ధి వేగంగా జరుగుతున్నది. జపాన్ లాంటి దేశాల్లో జనాభా క్రమంగా తగ్గుతున్నప్పటికీ ఇండియా లాంటి దేశాల్లో మాత్రం పెరుగుతోంది. అమెరికాతో పోల్చితే ఇండియాలో భూభాగం సగం కన్న తక్కువగా ఉన్నదని, జనాభాలో మాత్రం నాలుగు రెట్లు అధికంగా ఉంటూ పెద్ద సమస్యగా పరిణమిస్తుతున్నది. ప్రభుత్వాలు తీసుకున్న కుటుంబ నియంత్రణ పటిష్ట చర్యలతో పాటు ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులతో కూడా సాలీన జనాభావృద్ధి రేటు ఒక శాతం చేరడం లేదు. భారత్‌లో వేల గిరిజన తెగలు, వేల కులాలు, వందల భాషలు, పలు మతాలు ఉన్నందున జనాభాను అరికట్టటలో ఆశించిన ఫలితాలు సిద్ధించడం లేదు. దేశ జనాభా పెరిగిన కొద్దీ బాలిక/మహిళా సమస్యలు అనేక రెట్లు అధికం కావడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల సమాజానికి ఓ బహువ్యాధి లక్షణంగా గుర్తించబడింది. జనాభావృద్ధిని అరికట్టడానికి, నియంత్రించడానికి కుటుంబ నియంత్రణ కనీస అవసరంగా ప్రతి ఒక్క పౌరుడు భావించాలి. జనాభా విస్ఫోటనంతో ప్రత్యక్షంగా జరిగే నష్టాలను సామాన్య ప్రజలకు వివరించాలి. జనాభాను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. యువ ఇండియాలో 15-24 మధ్య వయస్సుగల యువత 19.1 శాతం, అనగా 23 కోట్ల ఉన్నారు. అత్యధిక యువత కలిగిన భారతం ప్రపంచానికి నైపుణ్య అండ కావాలి. యువతకు సరైన విద్య, నైపుణ్యాలను పెంపొందించడంతో దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు భారత్ నైపుణ్య వెలుగులు పరిచయం చేసే స్థితికి చేరాలి. అందరు యువతీయువకులకు అత్యవసర శాస్త్రసాంకేతిక విద్యను కల్పిద్దాం. మన జనాభా బరువు కాదని, జాతి అభివృద్ధికి ఆదరువుతో పాటు కొండంత అండ కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పల్లె ప్రగతిలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి : మంత్రి గంగుల

కరీంనగర్, జులై 10:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యమై, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుళ్ల గ్రామంలో చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమంలో మంత్రి గంగుల పాల్గొని మొక్కలు నాటారు. మహిళా సంఘ భవనం, గౌడ సంఘ భవనాలను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పల్లెప్రగతితో గ్రామాలు అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంతో పల్లెలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం నీళ్లతో రైతులు పంటలు పండించుకుంటున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా.. చివరి గింజ వరకు కొనుగోలు చేశామని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పరిషత్ చైర్మన్ కనమల్ల విజయ, జడ్పీటీసీ పురమల్ల లలిత, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, సర్పంచ్ బలుసుల శారద ,ఉపసర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ సర్వర్ , జువ్వాడి రాజేశ్వరరావు, బుర్ర రమేష్ ,సుంకిశాల సంపత్ రావు, ప్యాక్స్ చైర్మన్లు బల్మూరి ఆనందరావు, పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు

సోనీ యాయ్! పిల్లలకు సరికొత్త కథలు, ప్రియమైన యాయ్! టూన్స్

హైదరాబాద్ , జులై 10: ఈ సంవత్సరం అంతా సోనీ యాయ్! తమ చిన్నారి ప్రేక్షకుల కోసం, తరాక్ మెహతా కా ఛోటా చష్మా లేదా ఈమధ్యనే ప్రారంభించిన షో భాలు యే బిందాస్ హై తో ప్రారంభించి కొత్త షోస్ మరియు ఫ్రెష్ కంటెంట్ పరిచయం చేసింది. ఈ నెల, పాప్యులర్ కిడ్స్ ఎంటర్టైన్మెంట్ ఛానల్ నెలంతా సందడిగా ఉండే ఆకర్షణీయమైన సరికొత్త మూవీస్, వాచ్ పార్టీస్, వర్క్ షాప్స్ కొరకు పిల్లలను ఆహ్వానిస్తున్నది! పాప్యులర్ డిమాండ్ మద, సోనీ యాయ్! చిన్నారి ప్రేక్షకుల కొరకు హనీ బన్నీ టాప్ 20 బ్లాక్ బస్టర్ మూవీ బ్లాక్ లో ఎంతో ప్రియమైన పిల్లల జంట హనీ బన్నీ కథలు, అలాగే హనీ బన్నీ టికట్టు అడ్వంచర్ లో ఎంపిక చేసిన వాటి చిలిపి అల్లరి పనుల ముచ్చటలు అందిస్తున్నది. పిల్లలను నవ్వించి నేల మీద పొర్లేలా చేసే ఈ పిల్లల జంట సరదా సాహసాలు హాయిగా ఉండే వినోదంతో ఈ నెలంతా సందడే సందడి. ఈ ఛానల్ ఇంకా టూన్ అత్యంత పాప్యులర్ సూపర్- కిడ్ కిక్కో అండ్ సూపర్ స్పీడో యొక్క బ్రాండ్ న్యూ తాజా ఎపిసోడ్స్ తీసుకు వస్తున్నది. కిక్కో లేటెస్ట్ ఎపిసోడ్స్ లో పిల్లలు అడ్వంచర్ చేయటం చూస్తారు, సన్ సిటీలో అతడు తన సూపర్ కార్ స్పీడో ఫ్యూచరిస్టిక్ గాడ్జెట్స్ తో విలన్స్‌ని అదరగొట్టి బెదిరించటం చూడవచ్చు.

బక్రీద్ సందర్భంగా ముస్లింలతో శాంతి కమిటీ సమావేశం

రాజన్న సిరిసిల్ల, జులై 10: (నేటినిజం ప్రతినిధి): బక్రీద్ సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో శనివారం డిఎస్పీ చంద్రకాంత్ ముస్లింలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రకాంత్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలించ వద్దని రానున్న బక్రీద్ పండుగను రాగద్వేషాలు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పండుగ సందర్భంగా మూగజీవాలను తరలించే ముందు వెటర్నరీ డాక్టర్ తో ఫిట్ ఫర్ స్లాట్ సర్టిఫికెట్ , ట్రన్స్ పోర్ట్ సర్టిఫికెట్ ఉంటేనే కొనుగోలు చేయాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . గోవధ చట్ట వ్యతిరేకమని అందుకే ఎవరైనా పూనుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండుగను ముస్లింలు శాంతియుతంగా గా జరుపుకోవాలని,గోవదా నిషేధం అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ , రూరల్ ఇన్స్పెక్టర్లు వెంకటేష్ , బన్సీలాల్ , పోలీస్ సిబ్బంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు

దాతలు సమాజ హితకారులు

నిరంతర అన్న ప్రసాద వితరణకు శ్రీకారం

రాజన్న సిరిసిల్ల, జులై 9: (నేటినిజం ప్రతినిధి): మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 53 రోజులుగా నిర్వహిస్తున్న కొవిడ్ పేషంట్లు, పేదలు, యాచకులకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి స్పందించిన స్థానిక వ్యాపారి నగుబోతు రవీందర్ ఏడాది పాటు నిరంతర అన్నదానానికి విరాళం ప్రకటించారు.

సేవ చేసే వాళ్లు నిజమైన సేవకులని ట్రస్టు సభ్యులను కొనియాడారు. తనకు దక్కిన అవకాశాన్ని అదృష్టంగా అభివర్ణించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు నగుబోతు రవీందర్ ను సత్కరించారు.విశేష సేవలకు సన్మానం

స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉచితంగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు శిక్షణనిస్తున్న కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ ను సన్మానించారు. ఈ సందర్భ జువ్వాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువతకం ఉపాధిపై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, స్కిల్ డెవలప్‌మెంట్ పై శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. త్వరలో విద్యార్థుల కు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తామని వివరించారు.

53 వ రోజు అన్నప్రసాద వితరణ

స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ వద్ద నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం 53వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం సుమారు వందమందికి భోజనం అందజేశారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కుంట అనిల్ కుమార్, సభ్యులు జువ్వాడి వెంకటేశ్వరరావు, ప్రతాప సంపత్, మధు మహేష్ , చందనం శ్రీకాంత్, గొంగళ్ల రవీందర్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, పొలాస రాజేందర్, తాటికొండ పవన్ , నాగుల చంద్రశేఖర్, పులి రాంబాబు, ఉమేందర్ , అమ్జద్ పాషా , రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.